జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 6,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



**భీమదేవరపల్లి ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి :**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేటి నుండి నెల రోజుల పాటు 30 సిటీ పోలీస్ యాక్ట్ అమలులో వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా మీటింగ్ ర్యాలీలు, ఉరేగింపులను నిర్వహించడం నిషేధించబడ్డాయి. అలాగే ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని, అలాగే వృద్దులు, రోగులతో పాటు, విధ్యార్థుల చదువులను దృష్టిలో పెట్టుకోవడంతో పాటు , శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా .. 2లో

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



- **పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**
- **నిరుపేదలకు వరం సన్నబియ్యం పథకం -సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం**
- **రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**రాయపర్తి ,ఏప్రిల్ 5, ప్రజా జ్యోతి.**

పాలకుర్తి నియోజక వర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు. రాయపర్తి మండలంలో 46 మందికి 18 లక్షల 50 వేల రూపాయల సీఎం .ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ. తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని రైతు వేదిక లో లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ కారణాలతో అనారోగ్యం భారీ నా పడి ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 46 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు 18 లక్షల 50 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలు 2లో

## బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు
## అందించాలి అదనపు కలెక్టర్ : పింకేష్ కుమార్



**జనగామ స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి) :** మానవతావాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమతావాది డాక్టర్ బాబూ జగజ్జివన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా లక్ష్యంతో ముందుకుపోవాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని రహదారులు భవనాల అతిథి గృహం వద్ద జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాల కమిటి అద్యక్షుడు వెంకట స్వామి సభాధ్యక్షతన డాక్టర్ బాబూ జగజ్జివన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అదనపు కలెక్టర్ బాబూ జగజ్జివన్ రాం జయంతి సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసి మహనీయుల విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. కేక్ కట్ చేసి పండుగ వాతావరణం కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డి.సి.పి. రాజమహేంద్ర నాయక్, ఏ.సి.పి. నితిన్ చేతన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుత. వ్యక్తిగా రూపుదిద్దుకున్న బాబూ జగజ్జివన్ రామ్ మహోన్నత వ్యవస్థను రూపకల్పన చేయడంతోనే అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాలు రిజర్వేషన్లు తోనే ఎదుగుతూ వారి ఆశయాలను పుణికి పుచ్చుకొని ముందడుగు వేయడం జరుగుతున్నదని, మరింత ప్రోత్సాహం ఇవ్వవలసిన అవసరముందని అన్నారు. దళితుడిగా జన్మించి కృషి, పట్టుదలతో.. 2లో

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




**టేకుమట్ల ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి ):**

టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట, వెంకట్రావుపల్లి(బి) గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణపాదయాత్రలో ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా బాపూజీ, అంబేద్కర్,రాజ్యాంగ చిత్రపటాలకు పూలమాలవేసి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద బలహీన వర్గాల ప్రజల ఆకాంక్ష నెరవేరడం లేదని ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళు ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అణగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారని అన్నారు. గ్రామ,మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గాంధీ,అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జి కామెడీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, రవీందర్,కత్తి సంపత్, బండ శ్రీకాంత్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింగంపల్లి కిరణ్ రావు, కనుమరుగుల సంపత్, బండి రవీందర్, దాసరపు సదానందం, శాస్త్రాలకిరణ్, పెరుమండ్ల క్రాంతి,బోల్లికొండ రాజయ్య,సంగి రవి, కొయ్యల చిరంజీవి, బోల్లపెల్లి శ్రీకాంత్, వ్యాసనవేని సతీష్ రావు,పోన్నమనేని ప్రవీణ్ రావు, తోడేటి కుమార్ సంగి రవి మాధం కొమురయ్య, రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు



**భీమదేవరపల్లి ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి.** : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేటి నుండి నెల రోజుల పాటు 30 సిటీ పోలీస్ యాక్ట్ అమలులో వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా మీటింగ్ ర్యాలీలు, ఊరేగింపులను నిర్వహించడం నిషేధించబడ్డాయి. అలాగే ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని, అలాగే వృద్దులు, రోగులతో పాటు, విద్యార్థుల చదువులను దృష్టిలో పెట్టుకోవడంతో పాటు, శబ్దకాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్‌లను వినియోగించడంపై నిషేధాన్ని కొనసాగించడం జరుగుతుందని. ఎవరైన తప్పని సరిగా మైక్‌లను ఏర్పాటు చేయాలనుకునేవారు తప్పని సరిగా సంబంధిత ఏసిపి అధికారుల నుండి తప్పని సరిగా అనుమతులు తీసుకోవాల్సి వుంటుందని. మైక్ కేవలం ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు మాత్రమే వినియోగించుకోవాల్సి వుంటుందని. ఎట్టి పరిస్థితుల్లో రాత్రి సమయాల్లో మైకులను వినియోగించరాదని, అలాగే హాస్పటల్స్, విద్యాలయాలకు వంద మీటర్ల పరిధిలో మైకులను ఏర్పాటు చేయరాదని, ఈ నిషేధ ఉత్తర్వులు తేది06-04-25 నుండి తేది05-05-25 వరకు అమలులో వుంటుందని, ఏవరైన ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

**ఎస్సార్.అర్. ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.**



**రాయపర్తి, ఏప్రిల్ 5, ప్రజా జ్యోతి.** : రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా.. ఆ మహనీయుడికి పూల మాల వేసి ఘన నివాళు అర్పించిన ఎస్. ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.మరియు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ .ఆర్ .ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,%శ్రీ% మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బిద్దం వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, విగ్రహ కమిటీ నిర్వాహకులు ఐత రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, ఎస్. ఆర్ .ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, చిల్వేర్ సాయి గౌడ్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,పార్టీ ముఖ్య నాయకులు ఎండీ అక్బర్, ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, ఐత రవి, జలగం రవి, ఐత జంపి, ఉబ్బని కిషోర్, పిరని రాజు, గారే నరేష్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**రాయపర్తి ,ఏప్రిల్ 5, ప్రజా జ్యోతి** : పాలకుర్తి నియోజక వర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు. రాయపర్తి మండలంలో 46 మందికి 18 లక్షల 50 వేల రూపాయల సీఎం .ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ. తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని రైతు వేదిక లో లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ కారణాలతో అనారోగ్యం భారీ నా పడి ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 46 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు 18 లక్షల 50 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పేది లేదని తెలంగాణ రాష్ట్రం ఆర్థిక సంక్షోమంలో ఉన్నా కూడా ఏ ఒక్క ప్రజా సంక్షేమ పథకాన్ని కూడా నిలుపుదల చేయలేదని ఇబ్బందులు ఎదురైన అమలు చేస్తున్నామని అన్నారు. పార్టీలకతీతంగా ఏ పథకం అయినా అర్హులకు అందజేస్తామన్నారు. సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం అన్నారు ధనవంతులకు పేదలకు మరొక రకం ఈయమా అని ఆలోచించిన ప్రజా ప్రభుత్వం ప్రజలందరికీ సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. గతంలో పంపిన చేసిన బియ్యం పేద ప్రజలకు సద్వినియోగం చేసుకోలేకపోయారని దొడ్డు బియ్యం తినలేక పోవడంతో బియ్యం పక్కదారి పట్టాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలఅన్నారు.

# బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలి అదనపు కలెక్టర్ : పింకేష్ కుమార్

జనగామ స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి) : ఉత్తమ పార్లమెంటేరియన్ గా పేరొంది భారత ఉప ప్రధానిగా ఉన్నత పదవులను అధిష్టించి అంటరానితనం సమూలంగా తొలగించేందుకు ,ప్రజల్లో చైతన్యం తీసుకు రావల్సిన అవసరముందన్నారు. విద్యార్థులను భాగస్వామ్యులను చేయాలని, జీవిత చరిత్రను పాఠ్య అంశముగా చేర్చాలన్నారు.
ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లతో విద్యలో రాణించాలని, విద్యతోనే ఏదైనా సాధ్యపడుతుందని ఆనాడే ఆలోచించిన గొప్ప వ్యక్తి అన్నారు. సమతా దివాన్ గా పిలుచుకుంటున్న బాబూ జగజ్జీవన్ రామ్ జీవితం బడుగు బలహీన వర్గాలలో స్ఫూర్తి నింపాలని ఆకాంక్షించారు. జిల్లాలో షెడ్యూల్ కులాల పాఠశాలలు, గురుకులాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించు కోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్పోరేషన్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. తదుపరి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మేడే శ్రీనివాస్, ఆర్డీఓ గోపిరామ్, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవి లత, బి.సి.సంక్షేమ అధికారి రవీందర్, కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కల్నల్ భిక్షపతి, డాక్టర్ సుగుణాకర , రాజమౌళి డాక్టర్: కృష్ణ, డాక్టర్ వంశీ ప్రీతి దయాళ్, నిర్మల రాములు, గడపాక రామ్ చందర్, మల్లిగారి రాజు మల్లి గారి మధు, బొట్ల నర్సింగరావు, నక్క సురేష్ జోగు ప్రకాష్, రాగన్న ఉపేందర్, పైసా రాజశేఖర్, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు తిప్పారపు విజయ్ కుమార్, కందుకూరి ప్రభాకర్, దూసరి ధనలక్ష్మి, ధర్మ బిక్షం, ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్, గద్దల కిషోర్, కన్నారపు శివ శంకర్, సహాయ కార్యదర్శిలు గజ్జవల్లి ప్రతాప్, వాంక్ డోత్ అనిత, కోశాధికారి సుధల కుమారస్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గిరిమల్ల రాజు, ఉపాధ్యక్షుడు బొట్ల రమేష్, ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్, ప్రతినిధులు, నాయకులు, పోలీస్ అధికారులు, టి.ఎస్.ఎస్.కళాకారులు, పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు న్యాయం జరగాలి

**-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్**

**వెంకటాపురం,ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి)** : ములుగు జిల్లా వెంకటాపురం మండలం బహుళ జాతి కంపెనీల మొక్కజొన్న విత్తనాలతో నష్టపోయిన రైతాంగానికి న్యాయం జరగకపోతే జాతీయ ఎస్టీ కమిషన్ రంగంలోకి దిగుతుందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అన్నారు. శనివారం మండలంలోని చిరుతపల్లిలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్,ఐటీడీఏ పీవో లతో కలిసి నకిలీ మొక్కజొన్న విత్తనాలవంటతో నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను జిల్లా అధికారులతో కలిసి పరామర్శించారు. చిరుతపల్లి ఆశ్రమ గిరిజన పాఠశాల ఆవరణలో జిల్లా అధికారులతో పాటు మొక్కజొన్న రైతులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఎస్ నాయకులు మాట్లాడుతూ..ఏజెన్సీలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకొని దొంగ పట్టాలు చేయించుకున్నారని అన్నారు. మొక్కజొన్న కంపెనీల ఆర్గనైజర్లు అమాయక ఆదివాసి రైతుల శ్రమను దోపిడీ చేస్తూ కోట్లాది రూపాయలు దండుకొని రైతుల ఆత్మహత్యలకు కారకులయ్యారని, వారందరిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ..ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలు అధైర్య పడద్దని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటావ ని వారికి మనోధైర్యం కల్పించారు. అమాయక గిరిజనులను ఆసరగా చేసుకొని మొక్కజొన్న కంపెనీల యజమానులు నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులను అన్ని విధాలుగా నష్టం చేశారని అన్నారు. విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యాజమాన్యాలు నకిలీ విత్తనాలు పంపిణీ చేసింది వాస్తవమేనని ఒప్పుకున్నారని తెలిపారు. కానీ నేటి వరకు నష్టపరిహారం ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించినా జిల్లా యంత్రాంగం ఇప్పటివరకు ఏం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మొక్కజొన్న రైతుల ఆందోళనలపై ప్రత్యేక దృష్టి సాధించామని నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నకిలీ మొక్కజొన్న సాగు చేసిన మండలాల్లో వ్యవసాయ శాఖకు సంబంధించి 9 టీం లను ఏర్పాటు చేశామని తెలిపారు. 2,300 ఎకరాలలో 950 మంది రైతులు



సాగు చేసినట్లు నివేదిక అందిందని అన్నారు. ముగ్గురు ఆర్గనైజర్లపై పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయాయని,మరో ముగ్గురు పై త్వరలో కేసులు నమోదు చేసేందుకు పది రోజుల కదువు ఇస్తున్నట్లు కలెక్టర్ సభాముఖంగా వివరించారు. రైతుల వివరాల నమోదుకు ఈ నెల ఆఖరి వరకు సమయం ఇవ్వాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య,జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్,వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు,జిల్లా అధికారుల పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలతో భారీ బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్మదిన వేడుకలు



**టేకుమట్ల ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర బహుజన రథసారథి మంద ప్రభాకర్ జన్మదిన వేడుకలు టేకుమట్ల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సంగీ రవివర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చెయగా ముఖ్య అతిథిగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ బహుజన సిద్ధాంతాన్ని సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లి ఎంతోమంది మేధావులను తయారు చేసిన ఘనత ప్రభాకర్ అని అన్నారు. మాన్యశ్రీ కాన్సిరాం ఆలోచన విధానాన్ని బెహన్ జి కుమారి మాయావతి అడుగుజాడల్లో బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతున్న ఘనత మంద ప్రభాకర్ కు దక్కుతుందన్నారు.. వారు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి, జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి మండల అధ్యక్షులు బుర్రి కుమారస్వామి, సీనియర్ నాయకులు మురారి,సదానందం తదితరులుపాల్గొన్నారు.

## హేమాచల క్షేత్రంలో భక్తుల రద్దీ



**మంగపేట, ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):** రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి శనివారం భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం స్వామి వారి ఆలయ సమీపంలోని చింతామణి జలధార, ఎద్దుముక్కు ప్రాంతాలను సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి మహిమలను భక్తులకు వివరించారు. ఆలయ అర్చకులు, భక్తులు, అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతల్ వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం

**-రోడ్డు ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలంటున్నా వాహనదారులు**



**కొడకండ్ల రూరల్ ,ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** చిన్న చిన్న తప్పిదాల వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న వారిని చాలా మందిని చూస్తూనే ఉన్నాం ,మన కళ్ళ ముందే జరుగుతుంది. తెలిసి తెలియకో రోడ్డు ప్రమాదంలో కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయి కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది మూల మలుపుల వద్ద తరుచూ అక్కడక్కడ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే మండలంలోని మొండ్రాయి గ్రామం సమీపంలో ఉన్న చింతల్ వద్ద మూల మలుపు ,రోడ్డుకు మధ్యల్లో గుంతలు ఉండడంతో వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. పాలకుర్తి , కోడకండ్ల , మొండ్రాయి నుంచి వచ్చే వాహనాలు మూల మలుపుల వద్ద నెమ్మదిగా రాకుండా అతి వేగంతో వస్తూ ఎదురుగుండా వాహనాలు వస్తున్నాయా లేదా అనేది చూసుకోకుండా వాహనదారులు స్పీడ్ వస్తున్నారు . అలా స్పీడ్ గా వచ్చే వాహనాల ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని మూడు వైపులా నుంచి వచ్చే వాహనాలకు ప్రమాదాలు జారకుండా ఉండాలంటే స్పీడ్ బ్రోకర్లు ఏర్పాటు చెయ్యాలని వాహనదారులు అంటున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజా ప్రతినిధులు,అధికారులు, ఈ విషయంపై త్వరగా స్పందించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనీ వాహనదారులు కోరుతున్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని మహాదేవపూర్ మండల కేంద్రములో సామాజిక ఆసుపత్రి ఆవరణ లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల,వివిధ పార్టీల నాయకులు హాజరై మహనీయునికి పూల మాలలు వేసి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దళితుల పక్షాన పార్లమెంట్ వేదికగా చట్టసభలో మన హక్కుల కోసం తను ఎంతో కృషి చేసి ప్రజలకు హక్కులు కల్పించిన మహానీయుడని తెలిపారు. 27 సంవత్సరాల వయస్సులోనే తాను పార్లమెంటు సభ్యుడుగా కావడం ఆనాటి కాలంలో అదొక రికార్డుగా ఉందని అంతేకాకుండా తమ జాతి కోసం నిరంతరం శ్రమించేవాడనీ జాతీయస్థాయిలో రక్షణ, రైల్వే ,కార్మిక,ఆహార,వ్యవసాయ,ఆరోగ్య వివిధ రకాల శాఖ లను చేపట్టిన ఆయన బ్రిటిష్ కాలం నాటి రైల్వే వ్యవస్థను పునర్వ్యవస్థీకరించిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కు దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాపు, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ రాణిబాయి, మరియు నల్లభూగ ధర్మయ్య, వేమునూరి జక్కయ్య, లింగాల సమ్మయ్య, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు సాగర్ల రాజు, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్,మాదిగ మండల యువసేన అధ్యక్షులు మంథని రవితేజ, మహదేవ్పూర్ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం పాల్గొన్నారు.



## హనుమాన్ శోభయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**వరంగల్ సిటీ, ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో చైత్ర పౌర్ణమి ఏప్రిల్ 12వ తేదీ శనివారం రోజున జరగబోయే వీర హనుమాన్ విజయ శోభ యాత్ర (బైక్ ర్యాలీ) పారంభ స్థలమైన నగరంలోని రంగశాయి పేట శ్రీ మహంకాళి దేవాలయం వద్ద వరంగల్ మహానగర్ విశ్వాహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ శోభాయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వి హెచ్ పీ అధ్యక్షులు జయపాల్ రెడ్డి మాట్లాడుతూ హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహానగర్ విహెచ్ పి అధ్యక్షులు కేసిరెడ్డి జయపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెలగందుల రాజు, వరంగల్ గోరక్ష ప్రముఖ్ నంగునూరి నాగరాజు, మిట్టపెల్లి కపిల్, ఖిలా ప్రఖండ కార్యదర్శి తాళ్ళపెల్లి రమేష్ గౌడ్, బక్కి రంజిత్, తాళ్లపెల్లి అర్జున్, గండి నాగరాజు, ఇనుముల సతీష్, రావుల శేఖర్, పెద్దోజు విక్రమ్, దుబ్బాల అశోక్, దూడ పరమేష్, చాపల నాగరాజు, రామోజు మోహనాచారి, కత్తి ఎల్లాగౌడ్, రమేష్ గౌడ్, తిరుపతి రెడ్డి, రాజు, మహేష్, రాకేష్, వినయ్, ముత్తినేని విజయ్ చందర్, గాదె రాకేష్, దారబోయిన అనిల్, శ్రీ మహంకాళి దేవాలయ అధ్యక్షులు పాకాల చక్రపాణి, ఆలయ కమిటీ అధ్యక్షులు లింగమూర్తి, మనోహర్, ప్రభాకర్ రావు, చొక్కారావు, మహంకాళి అర్చకులు శ్రీ శ్రీనివాస ఆచార్యులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 15 న, కొత్తపేటలో ఎస్కే ముక్తార్ పాషన్న స్మారక స్థూపా ఆవిష్కరణ



**బయ్యారం ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధానకార్యదర్శి,టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు కామ్రేడ్ ఎస్కే ముక్తార్ పాషన్న స్మారక స్తూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం బయ్యారం మండల పరిధిలోని సాంబశివ, మాధురి టైల్స్ ఫ్యాక్టరీలలో కరపత్రాలు ఆవిష్కరించారు, తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రంమా ట్లాడు తూ కామ్రేడ్ పాషన్న జీవితాంతం కార్మికుల హక్కుల సాధనకు,సమస్యల పరిష్కారం కోసం పోరాడారని అన్నారు. ముఖ్యంగా పెంకు పరిశ్రమల కార్మికులకు చట్టబద్ధ వేతనాలు, పిఎఫ్, పండుగ సెలవులు, గ్రాడ్యుటీ,బోనస్ తదితర సౌకర్యాల కొరకు నాలుగుదశాబ్దాల క్రితం యూనియన్ ను స్థాపించి అనేక పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించారని అన్నారు. కార్మిక పక్షపాతిక నిజాయితీగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. కామ్రేడ్ పాషన్న ది24. 9. 2020న అమరత్వం పొందారని అన్నారు. కామ్రేడ్ ఎస్. కె ముక్తార్ పాషన్న స్మారకార్థం బయ్యారం మండలం కొత్తపేటలో నిర్మాణం చేసిన స్మారక స్థూపాన్ని ఏప్రిల్ 15న ఆవిష్కరించడం జరుగుతున్నందున టైల్స్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే సారంగపాణి జిల్లా ప్రధానకార్యదర్శి ఎండి రాసోద్దీన్,ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్,సహాయ కార్యదర్శి మాందంశెట్టి నాగేశ్వరరావు,భూక్యా రాము,టైల్స్ కార్మికులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు

**-అణగారిన ప్రజల హక్కుల కోసం పోరాడిన యోధుడు**

**-డాక్టర్ జగజీవన్ రామ్**



**నర్సంపేటఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):** నర్సంపేట పట్టణంలో దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక పాత ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ముందు భారత మాజీ ఉప ప్రధాని. దళిత వర్గాల ఆశాజ్యోతి, సమతవాద, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ దళిత ప్రజా సంఘాల కో కన్వీనర్ వహించగా ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ జనగాం కుమార్ ప్రజాసంఘాల నాయకులు అందె రవి, దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ దళిత రత్న గుంటి వీర ప్రకాష్,దళిత ప్రజాసంఘాల జేఏసీ కో కన్వీనర్ తడుగుల విజయ్,జయంతి ఉత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. భారత మాజీ ఉప ప్రధాని. దళిత వర్గాల ఆశాజ్యోతి. సమతా వాది. డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత నేత బీహార్ లో ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన జన్మదినాన్ని భారతదే శమంతటా –సమత దివాస్ గా జరుపుకుంటారు–ఒక వర్గంపై జరుగుతున్న సామా జిక బహిష్కరణకు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయన ప్రేరణ వచ్చింది అప్పుడు ఆయన అనగారిన ప్రజల హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రావు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా మరియు రైల్వే రవాణా ఆహార వ్యవసాయ రక్షణ వంటి కీలక శాఖలో కేంద్ర మంత్రిగా కొనసాగారు. జనతా పార్టీ ప్రభుత్వం లో 1977 నుంచి 1979 వరకు భారతదేశ ఉప ప్రధానిగా పనిచేశారు. సత్యాగ్రహం. ఇండియా వంటి ఉద్యమాలలో. గాంధీజీ వెంట నడిచారు తన 78 వేట కన్నుమూశారు. నేటి తరానికి జగ్జీవన్ రామ్ జీవితమే ఆదర్శం ఆయన బాటలో యువత ప్రయాణించాలి. జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు బోయిని నారాయణ ఉపాధ్యాయ సంఘ నాయకులు సాంబయ్య ప్రభుత్వ ఉపాధ్యాయులు గిరిగాని శ్రీనివాస్ కుల పెద్దలు మాదాసి సదానంద కరుణాకర్ నవీన్ రాజు మాల మహానాడు నాయకులు అశోక్ పాల్గొన్నారు.

# ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

**-అబ్బాయిపాలెం లో పిఆర్ రోడ్లను పరిశీలిస్తున్న**
**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలవాల వీరయ్య**



**మరిపెడ,ఏప్రిల్ , 5 (ప్రజాజ్యోతి):**
గత సంవత్సరం జూలై ఆగస్టు నెలలో వరద తాకిడికి ధ్వంసమైన రహదారి వ్యవస్థను వెంటనే మెరుగుపరచాలని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో శనివారం ఆయన దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ అతివృష్టి తో దెబ్బతిన్న వ్యవసాయ పొలాలు చెలకలను, ఇండ్లను అట్లాగే రోడ్లను ఆర్భాటంగా కేంద్ర,రాష్ట్ర పరిశీలన బృందాలు ఆనాడే అంచనాలు వేసిన నేటికీ పనులు మొదలు పెట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సంవత్సరం కాలం ముగించుకొని మరో రెండు నెలలలో వర్షాకాలం ప్రారంభం కానున్న సందర్భంగాపను లనుప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వాలు మొద్దునిద్రవీడి పనులనుప్రారంభించాలన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే పనులు కొనసాగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఆయా గ్రామాల ప్రజలతో ప్రభుత్వ కార్యాలయాన్ని ముట్టడి స్తామని వీరయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న ,కొండ ఉప్పలయ్య,నాయకులు నందిపాటి వెంకన్న,ఎర్ర వెంకన్న, స్థానికులు తదితరులు ఉన్నారు. 3

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**రైతాంగ ఉద్యమాల బలోపేతంకై 7,8తేదీలలో**
**జాతీయ సమావేశాలు**
**ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట, ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**
అకాల వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈరోజు స్థానిక నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగిన అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే తీరా చేతికి పంటలు వచ్చే దశలో అకాల వర్షాలు తీరని నష్టాన్ని చేకూర్చాయని రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న వరి మిర్చి మామిడి అరటి తదితర పంటలు నేలమట్టమై 10 లక్షల ఎకరాలలో తీవ్రమైన నష్టం వాటిల్లిందని దాంతో రైతాంగం తీరని ఆవేదనతో ఆందోళనలో ఉన్నారని ఇలాంటి పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంట చేనులను పరిశీలించి బాధిత రైతాంగానికి భరోసా కల్పించి ఎకరాకు కనీసం 50వేల రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అలాగే మొక్కజొన్నలను వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి కుంటి సాకులు లేకుండా భేషరత్తుగా కొనుగోలు చేయాలని కోరారు. ఈ క్రమంలో రైతు సంఘం కార్యకర్తలు ఎక్కడికి అక్కడ రైతులకు అండగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 7 8 తేదీల్లో జలంధర్ లో ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలు

జాతీయస్థాయిలో రైతాంగ ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జాతీయ సమావేశాలు ఈనెల 7 8 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో జరగనున్నాయని ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దారపు రమేష్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న గిరిజన రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ వి తుకారాం నాయక్ హాజరవుతారని తెలిపారు.

# సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన తహశీల్దార్ శ్రీనివాస్



**మహాముత్తారం,ఏప్రిల్ 5. ప్రజాజ్యోతి**
మండలంలోని ములుగుపల్లిలో శనివారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహశీల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే చాలా మంది ప్రజలు తినక బయటికి అమ్ముకుంటూ డబ్బులు తీసుకుంటున్నారని ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం పక్క దారి పట్టకుండా ఉండేందుకు ప్రతి ఒక్క కుటుంబం తినాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ రేషన్ డీలర్ నజిమ సుల్తానా అంగన్వాడీ టీచర్ ప్రమీల ప్రజలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం

**-టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు**
**-జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్**

**వరంగల్ సిటీ,ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):**
టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం నగరంలోని దేశాయిపేటలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడని, వారి ఆశయాల సాధన కోసం సమాజ హితం కొరకు ప్రజలందరూ ఐక్యంగా ఉండి కుల, మత రహిత సమాజం కోసం పాటుపడుతూ నవ సమసమాజ స్థాపనకై కృషి చేద్దామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు లావుడియా హేమానాయక్, ఉపాధ్యక్షులు దుర్గారావు, వెలిశాల రాజు, సహాయ కార్యదర్శి సాలూరి రఘు, నాగేశ్వరరావు, చిరంజీవి, సిటీ అధ్యక్షులు శంకేశి రాజేష్, వర్ధన్నపేట యూనిట్ అధ్యక్షులు దేవేందర్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు యాకుబ్ నాయక్, సదానందం, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి భాను ప్రకాష్, సహ అధ్యక్షులు మల్లేశం, జిల్లా నాయకులు కళ్లేపు సదానందం, అశోక్ ధర్మేందర్ , కిరణ్, సుమన్ రాజేంద్ర ప్రసాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# దేవరుప్పుల ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**దేవరుప్పుల ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**
దేవరుప్పుల మండల కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ.. 1935లో అఖిలభారత దళిత తరగతుల లీగ్ ను ప్రారంభించి, దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. బోనగిరి యాకస్వామి, ఎండీ జాకీర్, దౌపతి రవి, ఉప్పలయ్య, కాడబోయిన వెంకన్న, కొంగరి ఉమేష్, నడిదే చల్మారెడ్డి, గోలి కృష్ణ రెడ్డి, భూక్య మల్లేష్, పసునూరి సుధాకర్, జక్కుల గంగరాజు, బబ్బురి బాలరాజ్, నాతి పూర్ణచందర్, ఆకుల సంతోష్, కారుపోతుల విజయ్ తదితరులున్నారు.

# సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయాలి



**మరిపెడ,ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**
స్వాతంత్ర్య సమరయోధుడు,దళిత జన బాంధవుడు,సమతావాది, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని,డా: బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని కెవిపిఎస్ ఆధ్వర్యంలో మరిపెడ పట్టణ కేంద్రం,అబ్బాయి పాలెం,గుండెపూడి తాళ్ళ ఉకాల్,ఎడ్జెర్ల,తదితర గ్రామాలలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ మహనీయుల త్యాగాల స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాలఆర్థిక,రాజకీయ ,సామాజికంగా అభివృద్ధి చేయడానికి కృషిఉద్యమించాలన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను పారదోలాలని పిలుపు నిచ్చారు. ఈనెల 11న,మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి,14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను విజయవంతం చేయాలని కోరారు. కెవిపిఎస్ మండల కన్వీనర్ బాణాల ఎల్లయ్య,కెవిపిఎస్ మండల నాయకులు వడ్లకొండ గంగరాజు, సిఐటియు మండల నాయకులు నందిపాటి వెంకన్న,ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ గోపి,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నాగరాజ్, మున్సిపాలిటీ ఉద్యోగుల సంఘం నాయకులు కేలోథ్ శ్రీనివాస్ నాయక్, కారు డ్రైవర్ల అసోసియేషన్ నాయకులు రవి, వివిధ గ్రామాలకు చెందిన కెవిపిఎస్ నాయకులు మల్లెపంగు విజయ్,మధుసూదన్, నరేష్,వడ్లకొ ండ మాల్సూర్,వడ్లకొండ రాములు,మామిడాల శ్రీకాంత్,గంట ఎల్లయ్య,జినక వెంకన్న గంగుల వెంకటేష్,చింత వెంకటేష్,దాసరి వెంకన్న,గోపి రమేష్, ఉన్నారు.

# రూ.375 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..

**టేకుమట్ల ,ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**
మండలంలోని రాఘవరెడ్డి పేట, ఆరెపల్లి,గుమ్మడవెల్లి, కుందనపల్లి,వెల్లంపల్లి, దుబ్యాల,ఎంపేడు, వెంకట్రావ్ పల్లి(బీ) గ్రామాలల్లో రూ. 375 లక్షలతో ఎస్సీ కాలనీలల్లో సీసీరోడ్లు, రాఘవరెడ్డి పేట నుండి వెల్లంపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యేమాట్లాడుతూనియో జవర్గంలోని అన్ని గ్రామాలఅభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పని చేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి,జిల్లా మండల నాయకులు కత్తి సంపత్,బండ శ్రీకాంత్,వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,సదానందం, కొమురయ్య, కిరణ్ పాలుగోన్నారు.



## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి**

**- సీసీ రోడ్డు పనులను ప్రారంభం**



**మంగపేట, ఏప్రెల్ 05(ప్రజాజ్యోతి):**
గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అన్నారు. మండలంలోని కత్తిగూడెం గ్రామంలో శనివారం రోజున ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ప్రజలందరూ ప్రజల కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీని గుర్తుంచుకోవాలని అన్నారు. మండల వ్యాప్తంగా సిసి మంజూరు చేపించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ కు మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్న శివ సాంబరాజు గురూజీ



**వరంగల్,ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి)**
శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము వేములవాడలో శనివారం రోజున శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శివ సాంబ రాజు గురూజీ, యాదవ పాదాచార్య స్వామివారిని దర్శించుకుని స్వామివా రికి ఎంతో ప్రీతి కరమైన కోడేను కట్టి మొక్కులు చెల్లించుకు న్నారు శివ సాంబరాజు గురూజీ మాట్లాడుతూ. .ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకోవడం జరిగింది. స్వామి వారు అత్యంత మహిమ గల స్వామి అని,అరుదైన శివలింగము బ్రహ్మసూత్రం గల లింగమని,ఇది సిద్దుల చేత ప్రతిష్టింప చేయబడిన శివలింగం కాబట్టి పుణ్యక్షేత్ర అత్యంత మహిమ గల శ్రీ రాజరాజేశ్వర స్వామి అని తెలపడం జరిగింది. వేములవాడలో అతి శక్తివంతురాలైన శ్రీ శ్రీ బద్ది పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు.

## కష్టకాలంలో స్నేహితుడు కి అండగా నిలిచిన టెన్త్ క్లాస్ విద్యార్థులు




**టేకుమట్ల ఏప్రిల్ 05 ప్రజాజ్యోతి**
మండలంలోని రామకృష్టాపూర్ (టీ) గ్రామానికి చెందిన మోకిడి రాజు భార్య క్రీ,శే, మోకిడి సంధ్యా రాణి ఇటీవల లారీ యాక్సిడెంట్ లో చనిపోయినారు. విషయం తెలుసుకున్న మృతురాలి భర్త మోకిడి రాజు పదవ తరగతి కి చెందిన విద్యార్థులు కష్ట కాలంలో తన తోటి మిత్రుడు కుటుంబనికి అండగా ఉండాలని, పిల్లల పేరు మీద 50000 రుపాయలు ఫిక్సడ్ డిపాజిట్ చేసి, తోటి మిత్రుడు కి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, 2007 పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

**- ఎస్టి జాతీయ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు వినతి**

**- జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి**



**వెంకటాపురం,ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చిరుతపల్లి గ్రామంలో బాండ్ మొక్కజొన్న సాగు చేసి పంటరాక ప్రాణాలు కోల్పోయిన రైతు కుంటుంబాలను పరామర్శించడానికి వచ్చిన జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జేటోత్ హుస్సేన్ నాయక్ ను శనివారం గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. ఆదిమ జాతి తెగలు వెనుకబడి ఉన్నారని,మా చట్టాలు,జీవోలు పూర్తి స్థాయిలో అమలు కావాలంటే మాకు ప్రత్యేకంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేస్తే మా జీవన విధానానికి లా ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నో ఫిర్యాదులు,ధర్నాలు,రాస్తారోకోలు చేసినప్పటికీ ప్రభుత్వం ఆదివాసులపై నిరంకుశ విధానాన్ని చూపుతుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తర్వాగా భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేసి ఆదివాసి జీవన విధానానికి తోడ్పడేలా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,వెంకటాపురం మండల నాయకులు పర్శిక అనిల్,పూనెం అర్జున్,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**- నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**

**- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం,ఐటీ శాఖ మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం**



**ఆత్మకూరు, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):**
నిరుద్యోగులకు అండగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిలిచారని నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. టిఆర్ఎస్ అసమర్థ పాలన వలన ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నటువంటి వారికోసం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు 60 కంపెనీలను పరకాలకు నియోజకవర్గానికి తీసుకువచ్చి పరకాల చరిత్రలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి వారిని ఆర్థికంగా స్థిరపరచడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు అండగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిలిచారని పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ,ఐటి శాఖ మాత్యులు దుద్దిల శ్రీధర్ బాబు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారికి పాలాభిషేకం చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సర కాలంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు ఎన్నికలు ఇచ్చినటువంటి హామీ మేరకు 60 పెద్ద కంపెనీలతో భారీ ఉద్యోగ మేళ నిర్వహించి పరకాల చరిత్రలోనే ఒకేరోజు 2000 మందికి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారిదని కొనియాడారు. ప్రతిక్షణం పరకాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారికి యువజన కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఇక మీదట కూడా నిరుద్యోగులు, యువతి యువకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారికి అండగా ఉంటామని అన్నారు. నిరుద్యోగులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారికి యువజన కాంగ్రెస్ ప్రక్షాళన పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, మండల అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు, మండల కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ కృషి

**- షెడ్యూల్ కులాల ఉన్నతికి ఎనలేని పోరాటం**

**- 50 ఏళ్ల పాటు సుదీర్ఘ పార్లమెంటేరియన్ గా కొనసాగిన నేత**

**- మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రియాజ్ పాషా**

**మరిపెడ,ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**
అణగారిన వర్గాల అభివృద్ధి కోసం, వెనుకబడిన షెడ్యూల్ కులాల ఉన్నతికి పోరాటాలు చేసిన మహానేత బాబు జగజీవన్ రామ్ అని మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా అన్నారు. శనివారం బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని మరిపెడ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. రియాజ్ పాషా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్న తికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త బాబు జగజీవన్ రామ్ అని కొనియాడారు. కులరహిత సమాజం కోసం, సమ సమాజ స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన జగజీవన్ రాములు స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. 1936లో తొలిసారిగా పార్ల మెంటేరియన్ గా ఎన్నికైన ఆయన 1986 వరకు 50 ఏళ్ల పాటు సుదీర్ఘ పార్లమె ంటేరి యన్ గా కొనసాగిన ఏకైక నేత అన్నారు. భారత క్యాబినెట్లో రక్షణ మంత్రిగా, ఉప ప్రధానిగా ప్రజాస్వామ్యంలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. అదే సమయంలో షెడ్యూల్ కులాలు సమాజంలో ఎదుర్కొన్న సమస్యలను రూపుమాపేందుకు ఆయన చేసిన సంస్కరణలు పోరాటాలు నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. మరిపెడ ప్రెస్ క్లబ్ కోశాధికారి మచ్చ రాజేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ జిల్లా,సహాయ కార్యదర్శి పోతుల గోవర్ధన్,గౌరవ సలహాదారు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## గీసుకొండ మండలంలో ఎక్సైజ్ దాడులు ఐదుగురు అరెస్ట్



**సంగెం,గీసుగొండ,ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):**
ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాల ప్రకారం గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం రోజున పరకాల ఎక్సయిస్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం గీసుకొండ,మనుగొండ,ఎలుకుర్తి గ్రామాలలో దాడులు నిర్వహించి గీసుకొండకు చెందిన పోలేపాక సబిత,కోట స్రవంతి,ఎలుకుర్తికి చెందిన బొడిగే దేవేంద్ర,బొల్లు సాంబ లక్ష్మి,మనుగొండ కు చెందిన ఎంబడి మల్లమ్మలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి (25) లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో ఎస్సై జ్యోతి,సిబ్బంది లక్ష్మణ చారి,విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# భారత దేశ సామాజిక సమానత్వానికి మార్గదర్శి బాబు జగ్జీవన్‌రామ్

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి ఏప్రిల్ , 5 (ప్రజాజ్యోతి):**
భారత దేశ సామాజిక ప్రజా సమానత్వానికి మార్గ దర్శిగా నిలిచిన మహనీయులు బాబు జగ్జీవన్‌రామ్‌ని శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ వారి జీవితమంతా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసి మహనీయుడని, భారత దేశ సామాజిక సమానత్వానికి మార్గదర్శిగా నిలిచారు అని తెలిపారు. వారి నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజల పట్ల నిబద్ధత కలిగి ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ పనిచేసిన నాయకుడు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయాన్ని కాపాడేందుకు అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని, అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,



మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, దేవరుప్పుల అధ్యక్షులు నల్ల శ్రీరాములు, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,బైరు భార్గవ్, చిలువేరి కృష్ణమూర్తి, తొర్రూరు ప్రధా న కార్యదర్శి పసులది ఐలయ్య, ఆదినారాయణ, నల్ల మాస రమేష్, గోనె మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, పన్నీర్ వెంకన్న, పెనుగొండ రమేష్, అంజి రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సిరివెన్నెల కోలాటం బృందానికి చీరల పంపిణీ

**రాయపర్తి , ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలోస్థానికసిరి వెన్నెల కోలాట బృందం మహిళా కోలాట బృందానికి ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరెల పంపిణి మరియు డి.జీ సౌండ్ బాక్స్ లను పంపిణి చేసి ప్రారంభించినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ



ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్‌మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ మండల పార్టీ నాయకులు చందు రామ్,స్థానిక నాయకులు తాజా మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్ పార్టీ ముఖ్య నాయకులు నాగపూరి సోమయ్య, యాకుబ్ రెడ్డి, చెడుపాక యాకయ్య, చెడుపాక ఎల్లయ్య,ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, చిల్వేర్ సాయి గౌడ్, కోలా సంపత్, ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, జలగం రవి, ఐత జంపి, పిరని రాజు, గుండె రాకేష్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య




**పాలకుర్తి, ఏప్రిల్ , 5 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని నిరుపేద ఎస్సీ కుటుంబానికి చెందిన గాదపాక రామ్మోల్లు అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబానికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో శనివారం మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య మృతుని కుటుంబాలకు మనోధైర్యం కల్పించి సానుభూతి తెలిపిన అనంతరం వారికీ ఆర్థిక సాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో మృతుడి భార్య ,మాధవి, కుమారులు సన్నీ, సందీప్, సంతోష్, పోషమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, బైరు భార్గవ్,కమ్మ గాని నాగయ్య, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, అంజిరావు,ఎడవెల్లి పురుషోత్తం,కొంగరి రాములు, రెహమాన్, బిజ్జాల సోమన్న, బొబ్బల శ్రీనివాస్,ఆకుల నాగరాజు,కత్తుల రాం చందర్, గాంధారి రమేష్, ఎడవెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కురవి మండల కేంద్రములో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మించాలి

**-ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు,పట్ల మధు**

**-ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ రామ చంద్రు నాయక్ కు వినతిపత్రం అందజేతలి**



**మహబూబాబాద్ కురవి ఏప్రిల్ , 5 (ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు, పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ కు వినతిపత్రం అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గం లోని కురవి ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు కొరవి మండలంలోని చాలా గ్రామాల విద్యార్థులు పై చదువుల నిమిత్తం ఖమ్మం కు వెళ్లవలసిన పరిస్థితి వచ్చింది అని తెలియజేశారు.. అలాగే కొరియర్ మండల కేంద్రంలో ఎస్సీ బాలికల వసతి గృహానికి సొంత భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ని కోరారు .ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ కొరవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ నాయకులు మనోజ్ మహేష్ వినోద్ ప్రవీణ్ పాల్గొన్నారు. 33

# కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని



**పాలకుర్తి ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మాయి తల్లిదండ్రులకు ఆర్థికంగా కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో నూతన వధూవరు లకు 40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ రాకేష్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి,ఏఎంసి చైర్మెన్ మంజుల నాయక్, మాజీ సర్పంచ్ యాకంతరావు, పసులాది ఐలయ్య, రెవెన్యూ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళాలు, లబ్ధిదారులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్‌లో వ్యాపారుల సమస్యలను పరిష్కరించండి

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి):**
అటవీ, పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ శనివారం నగరంలోని లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ రిటైల్



కవర్ షెడ్ అధ్యక్షులు దామరకొండ కర్ణాకర్ మార్కెట్ లో లైసెన్సు ఉన్న వ్యాపారస్తులు ఎదుర్కుంటున్న సమస్యలను మంత్రి కొండా సురేఖ దృష్టి కి తీసుకెళ్లారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మార్కెట్ లో ఆధునాతనంగా దుకాణాలు నిర్మాణం చేసినామని గొప్పలు చెప్పుకొని వాటిని నిర్మాణం చేసి వ్యాపారం కొనసాగకుండా ఇట్టి ప్లాట్ల చుట్టూ లైసెన్సు లేని వారికి ప్లాట్లను వారి అనుచరులకు పంచారు. మార్కెట్ లో ఉన్న 158 కవర్ షెడ్ ప్లాట్లపై లైసెన్సు ఉన్న వారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాపారం చేసుకునేవిధంగా విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖను కోరారు. కార్యక్రమంలో దామరకొండ కరుణాకర్ వెంట రిటైల్ కవర్ షెడ్ ప్రధాన కార్యదర్శి సూరం రాజేందర్ రెడ్డి ఉన్నారు.

# రామయ్య కళ్యాణానికి ఆహ్వాన పత్రిక అందజేత



**గణపురం ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రామాలయంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించగా సాయంత్రం వేదపండితులచేత పుట్ట బంగారం తెచ్చుట అంకురార్పణ నిర్వహించారు. ముందుగా ఆలయంలో నిర్వహించనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డిఎస్పీ సంపత్ రావుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాలయం అర్చకులు నరేష్, రామాలయం కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, కమిటీ సభ్యులు వడ్లకొండ నారాయణ, బండారి శంకర్, బటిక స్వామి, తాళ్ల పెల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్ర చిత్రపటానికి మత్స్యకారుల పాలభిషేకం

**- ఈనెల 16న గణప సముద్రంలో చేపలు పట్టేందుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే**

**- హర్షం వ్యక్తం చేసిన సరస్సు పరిధిలోని మత్స్యకారులు**




**గణపురం ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**
గణప సముద్రం సరస్సులో ఈనెల 16 నుండి చేపలు పట్టేందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇవ్వడం పట్ల శనివారం ఘనపురం మండల కేంద్రంలో సరస్సు పరిధిలోని మత్స్యకారులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. గతంలో కాంట్రాక్టర్ సంవత్సరంలో ఒకేసారి చేపలు పట్టాలని నిర్ణయించడంతో ఈ విషయమై సరస్సు పరిధిలోని మత్స్యకారులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను కలిసి పరిస్థితి వివరించగా ఎమ్మెల్యే గండ్ర స్పందించి గతవారం అసెంబ్లీలో చేపలు సీడ్ విషయమై మాట్లాడారు. ప్రస్తుత వేసవిలో ఈనెల 16 నుండి చేపలు పట్టేందుకు ఎమ్మెల్యే మత్స్యకారులకు హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం నిర్వహించారు. పెండ్యాల శీను పెండ్యాల సాంబయ్య పల్లెబోయిన రవి ములకల భాస్కర్ పోలవోని రమేష్ పరిషబోయిన రాజయ్య గబ్బెట రాజయ్య అల్లం స్వామి అల్లం రవి బోళ్ళ సదానందం దాసరి రోహిత్ కందుల రాకేష్ నిమ్మలవేణి లచ్చులు సాధు కిరణ్ గరిక బద్రి భూమ కుమార్ మాల రవి నీరటి రమేష్ ,ప్రశాంత్ రజినీకాంత్ నరేడ్ల బిక్షపతి యాట ఐలయ్య , సారంగపాణి యాట నరసయ్య పాండవుల మొగిలి పాల్గొన్నారు.

## మనసున్న మహారాజు

## ఎస్ .ఆర్. ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**
బాధితులకు అర్హ్నార్ధులకు అనాధలకు అండగా నిలుస్తూ మనసున్న మహారాజుగా పేరు సంపాదిస్తున్న మహా మనిషి ఎస్ఆర్ఆర్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అని ప్రజలు కొనియాడుతున్నారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు. శనివారంరేపటి మండలం లోని వివిధ గ్రామాలలో బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ఎస్సార్ ఫౌండేషన్ అధినేత ఆధ్వర్యంలో సుడిగాలి పర్యటన చేసి వివిధ అనారోగ్య కారణాల తో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కో కుటుంబానికి 50 కేజీల బియ్యం 5 కేజీల నూనె క్యాన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని రాయపర్తి కేశపురం పెరిక వేడు కొండాపురం కొత్తూరు సన్నూరు మర్రిపిరాల లోని గ్రామా ల లబ్ధిదారులకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నపాక వెంకన్న ఇటీవల అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను పంపిణి చేసి, మరియురేషన్ డీలర్ చిన్నపాక పెద్ద యాకయ్య ఇటీవల అనారోగ్యం తో చికిత్స పొందగా వారికీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినఎస్. అర్. అర్. ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, రాయపర్తి మాజీ ఎం.పీ.టీసీ ఐత రామ్ చందర్ మండల పార్టీ నాయకులు చందు రామ్, స్థానిక నాయకులు తాజా మాజీ సర్పంచ్ లినాలామాష తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



**తొర్రూరు, ఏప్రిల్ , 5 (ప్రజాజ్యోతి):**
నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ కేంద్ర ంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 18, 28,000 విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ఆర్థికంగా, వెనుకబడిన వర్గాలకు వైద్య చికిత్సల నిమిత్తం అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. సీఎం ఆర్ఎఫ్ ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన పడితే తమ దృష్టికి తీసుకురావాలని, గ్రామాలలో సీఎం ఆర్ఎఫ్ సద్వినియోగించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, కందాడి అచ్చిరెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జినుగా సురేందర్ రెడ్డి, తూనం శ్రవణ్ కుమార్, భూసాని రాము, నర్కూటి గజానంద్, జలీల్, నాగిరెడ్డి, చిదిరాల రవి, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, తాటికాయల రాణి, యశోద తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజం కోసం యువత పాటుపడాలి

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**పరకాల,ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**
సమ సమాజం కోసం రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా యువత పాటుపడాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం జై భీమ్ ,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కూచన రవళి లు పట్టణంలోని ఒకటవ, రెండవ వార్డులలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడి సత్యం ,అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ ,డాక్టర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని అనుసరించాలని అన్నారు. ప్రతి గ్రామానికి ,ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరించాలని అన్నారు. పేద ,బడుగు బలహీన వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడం ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం అన్నారు .రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత జూడో యాత్ర ద్వారా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందే విధంగా ఈ యాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**గణపురం ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**
గణపురం మండలంలోని గొల్లపల్లి,బస్వరాజు పల్లి,రవినగర్,జంగుపల్లి గ్రామాల్లో శనివారం భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జై బాపు,జై భీం,జై సంవిధాన్ లో బాగంగా కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. మహాత్మా గాంధీజీ, అంబేద్కర్,రాజ్యాంగ చిత్రపటాలకు పూలమాలలు వేసి నినాదాలు చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాక రాజేందర్,కార్యక్రమ మండల ఇన్చార్జి పంతకాని సమ్మయ్య పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమారస్వామి, గణపురం మండలం వైస్ విడదనేని అశోక్, మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని అన్నారులి. కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ,అణగారిన వర్గాల హక్కులు కాలరాస్తున్న బీజేపీ వైఖరి నశించాలని నినదించారు. భారత రాజ్యాంగమును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో నెల రోజులు మండల వ్యాప్తంగా జరిగే యాత్రలో పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు,విద్యావంతులు పాల్గొని విజయంతం చేయాలని కోరారు. గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉడిగే అరుణ్ కుమార్, కోటంచ డైరెక్టర్ ఏనుగుల సంపత్, సీనియర్ నాయకులు మర్రి ఐలయ్య, పోలు బుచ్చయ్య, బైకాని రాజ్ కుమార్, లక్కం రాములు, భూతం సంపత్, బస్వరాజు పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కట్ల మల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్, మాజీ ఎంపీటీసీ జంగిలి భవిత-సుధాకర్, చింతకుంట్ల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ బుగ్గ తిరుపతి, సైన్డ సమ్మయ్య, సైన్డ తిరుపతి, కుమారస్వామి రవినగర్ ,జంగుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జంగా వెంకట నరసయ్య, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి మంజుల-భాస్కరరావు, మానుక మధు, సంపత్ రావు పాల్గొన్నారు.



## నాదిజలాలతో సీత రాముల వారికి మంగళ స్నానాలు



**గణపురం,ఏప్రిల్ , 5 (ప్రజాజ్యోతి):**
గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా హనుమ లక్ష్మణ సీత రాముల ఉత్సవ మూర్తులకు గంగా యమునా సరస్వతి గోదావరి పుణ్య నదుల జలాలతో మహా కుంభమేళా పుణ్యజలం తో వివిధ పూలపోసి మంగల స్నానాలు వేదమంత్రాలు పురోహితులు పాటించగా అంగరంగ వైభవంగా ఈ మహా కార్యక్రమం చేయడం జరిగింది శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల మధ్యలో చేయడం జరిగిందని శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు అన్ని వర్గాల ప్రజలు కులవర్ణలకు అతీతంగా పిల్లలు పెద్దలు ఈ మహా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వార పేదలకు ఆర్థిక ఉపశమనం



**చెన్నారావుపేట, ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం మొత్తం 100000/- రూపాయాల విలువ చేసే 2 చెక్కులు నేరుగ లబ్ధిదారులకు చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్దన రమేష్ పంపిణీ చేయడం జరిగింది లబ్ధిదారుల వివరాలు ఊరుగొండ లింగస్వామి 40000 అర్ష నగేష్ 60000 వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలి అనే ఉద్దేశం తో చెక్కులను మంజూరు చేసి పంపగా వాటిని అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి హరీష్ మాజీ వార్డ్ మెంబర్స్ మురాహరి శంకర్ మొగులోజు దామోదర్ అమీనాబాద్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవి పోతురాజు కొమురయ్య ఊరుకొండ కుమార్ స్వామి సింగరాబోయిన రాజు బండి దిలీప్ బుర్రి మోహన్ పల్లకొండ నరసయ్య అయితే తిరుపతి మంద శ్రావణ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా పోస్టర్ విడుదల చేసిన మంత్రి సురేఖ

**-జిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా పోస్టరును జిల్లా కలెక్టర్ సత్య శారదా, మేయర్ గుండు సుధారాణి తదితర నాయకులతో మంత్రి కొండా సురేఖ శనివారం విడుదల చేశారు. జిల్లాలో నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టరును విడుదల చేస్తూ మంత్రి మీడియాతో మాట్లాడారు. వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని మంత్రి గుర్తు చేశారు.

# ఈనెల 14న రామప్పకు రానున్న మిస్ వరల్డ్ టీం

**-ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అధికారులు**



**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కోవరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతుంది. ఆ సందర్భంగా పర్యాటకశాఖ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి,ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు జిల్లా పర్యాటక శాఖ అధికారి కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు,జిల్లా అధికారులతో సమీక్షించారు. మిస్ వరల్డ్ బృందం విజిట్ గురించి ఏఏ కార్యక్రమాలు చేపట్టాలి, వచ్చిన వారికి ఏ విధంగా మన రామప్ప కాకతీయుల ప్రగతిని వాళ్ళకు ఏవిధంగా చూపెట్టాలి..? సరస్సులో బోటింగ్ కాటేజ్ విజిట్ చేయడం టెంపుల్లో కల్చరల్ ప్రోగ్రాం వీటన్నిటికీ సంబంధించి ఏవిధంగా కార్యక్రమాలు చేపట్టాలని పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్,పర్యాటక శాఖ ఎండి జిల్లా అధికారులకు ఎవరు ఏఏ పనులు చేయాలో వారందరికీ సూచనలు ఇచ్చారు. దీని తర్వాత మళ్లీ హైదరాబాద్ లో స్మిత సబర్వాల్ మేడం దగ్గర మీటింగ్ తీసుకొని ఫైనల్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు పురావస్తుశాఖ అధికారులు, ములుగు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ శాఖలే భారత కమ్యూనిస్టు పార్టీకి పట్టుకొమ్మలు

**హసన్ పర్తి, ఏప్రిల్-05(ప్రజాజ్యోతి):** వర్గ పోరాటాలను తీవ్రతరం చేసి దోపిడీ పాలకవర్గాలను రాజ్యాధికారం నుండి తరిమి కొట్టడానికి గ్రామ శాఖలే పునాదిగా పనిచేస్తాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పేర్కొన్నారు. శనివారం రోజున హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామ శాఖ మహాసభ గిన్నారపు రాజు అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతమే ఆయుధంగా శ్రామిక వర్గ పార్టీగా దోపిడి పీడన వివక్షత, అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కోసం ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్వహించిందన్నారు. నిజాలను నిగ్గు తేలి స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం శ్రామిక ప్రజల హక్కుల కోసం దేశ పురోగతి కోసం అనన్యమైన త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. నిర్బంధాలను ఎదుర్కొని, నిషేధాలకు గురై లాఠీచార్జులు ఎదుర్కొని జైలు జీవితాన్ని గడిపి ఉజ్వల పోరాటాలను నిర్మించి శ్రామిక వర్గ ప్రజల్ని విప్లవోద్యమం వైపు నడిపించిన పార్టీ అన్నారు. ఈ నేపథ్యంలో 2025 మే 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, సభల విజయవంతానికి విరివిగా విరాళాలు అందించి సహకరించాలని పిలుపునిచ్చారు. బికేఎంయు జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి సిపిఐ జెండా ఎగురవేసి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకత్వాన దేశమంతా భూ పోరాటాలు నిర్వహించి దున్నేవానికే భూమి కావాలని ఉద్యమాలను నిర్మించి లక్షలాది ఎకరాల భూములను భూమిలేని పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకురావడంలో సిపిఐ పాత్ర క్రియాశీలకమైనది అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేసి రైతాంగానికి మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ దళిత బహుజనులకి రాజ్యాంగం అందించిన హక్కులను కాపాడుకొనుటకు శ్రామిక వర్గ పోరాటాలతో సామాజిక న్యాయ పోరాట శక్తులు ఐక్య పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అనంతసాగర్ గ్రామ శాఖ కార్యదర్శిగా గిన్నారపు రాజు, సహాయ కార్యదర్శులుగా మంద రమేష్, రేణిగుంట్ల రమేష్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ గణేష్, ఓ సురేష్, ఎన్. శ్రీనాథ్, ఏ. కొమురెల్లి, ఏ. నరేష్, జి. రాజు, సిహెచ్ సమ్మయ్య, సిహెచ్ ఆరోగ్యం ను ఎన్నుకొనడం జరిగినది. కమిటీ సభ్యులుగా సురేష్, చిన్ని, శ్రావణ్, రాజయ్య, రవి, కవిత, శాంతాలను ఏకగ్రీవంగా ఎన్నుకొనడం జరిగినది.




# జగ్జీవన్ రామ్,జీవితం యువతకు స్ఫూర్తి దాయకం

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి**



**శాయంపేట ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి):** సమాజంలో దళిత బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు గొప్ప సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ అని ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన మహానుభావుడు జగ్జీవన్ రామ్ అన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించడమే కాకుండా స్వాతంత్ర అనంతరం చిన్న వయసులో కేంద్ర క్యాబినెట్లో కార్మిక కమ్యూనికేషన్ మంత్రిగా పని చేసి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది ఆయన జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారపల్లి రవీందర్,చిందం రవి,దుబాసి కృష్ణమూర్తి కట్టయ్య మార్కండేయ మస్కు కుమారస్వామి, వాల్పదాస్రాము తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి

**-వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు**

**రాయపర్తి, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవ వందనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గబ్బెట బాబు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో ఎనలేని సేవలందించిన గొప్ప నేత అనే కొని యాడారు ఆయన దళితుల హక్కుల కోసం పోరాడిన సామాజిక నాయకుడే కాక దేశ స్వతంత్రం తర్వాత పలు ముఖ్యమైన పదవుల్లో దేశానికి అద్భుత సేవలు అందించిన గొప్ప పరిపాలకుడిగా గుర్తించవలసిన అవసరం ఉందన్నారు. బాబు జగ్జీవన్ రామ్ మానవత్వం సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారని నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ ఆర్. ఐ చంద్రమోహన్, టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ కంధికట్ల రాజయ్య , మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ గారే బిక్షపతి, అయిత సాంబయ్య,దళిత రత్న అయిత మల్లేష్, ఐత ప్రవీణ్ చెడుపాక రాజు ప్రజా సంఘ నాయకులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జై భీమ్, జై సంవిధాన్ జై అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న కూడా చైర్మన్




భీమదేవరపల్లి ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి.

... జై భీమ్ జై సంవిధాన్ జై అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న కూడా చైర్మన్ కొత్త కొండకు విచ్చేసిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి వేదమంత్రోత్సవాలతో స్వామి వారి ఆశీర్వచనలు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శనివారం ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండలం వీరభద్ర నగర్ లో జై భీమ్, జై సంవిధాన్ జై అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం వీరభద్ర నగర్ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ గ్రామంలోని వీధుల్లో పర్యటించారు. కార్యక్రమ సందేశాన్ని ప్రజలకు వివరిస్తూ మహాత్మ గాంధీ, అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించ ంకుందాం అని.. ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం కార్యక్రమాలు జరుపుకుంటున్నామని, మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పాల్గొని వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘన ంగా నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రజనీకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా..



పరకాల, ఏప్రిల్ 05, ప్రజా జ్యోతి

హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూదమల్ల రజినీకాంత్ కొద్దిరోజుల క్రితం మృతిచెందడం జరిగింది. శనివారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రజినీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రజినీకాంత్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి ఆయన కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు,యూత్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన నాగుర్ల



పరకాల, ఏప్రిల్ 05, ప్రజా జ్యోతి

నడికూడ మండల రైతు రక్షణ సమితి అధ్యక్షుడు వాంకే రాజు తాత రాజేశ్వరరావు పరమపదించగా వారి నివాసానికి వెళ్లి, వారి చిత్రపటానికి పూలు వేసి,నివాళులు అర్పించి వారిని వారి కుటుంబ సభ్యులను, అదేవిధంగా పరకాల పట్టణానికి చెందిన తెలంగాణ విద్యార్థి సంఘ మాజీ అధ్యక్షుడు ఉద్యమకారుడు సూదమల్ల రజినీకాంత్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. వారితో పాటు నాయకులు డా. మోటె చిరంజీవి, లోకటి శ్రీనివాస్, కొర్రి నాగరాజు, వాంకే శ్రీనివాస్, జూపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ డైరీ పాల ధరల్లో మార్పులు: పాడి రైతులకు నష్టాలు, సమాజంలో ఆగ్రహం

VIJAYA TELANGANA Simply the Best

**చెన్నారావుపేట ఏప్రిల్, 5(ప్రజాజ్యోతి):** విజయ డైరీ, ఏప్రిల్ 1 నుండి ఆవుపాల ధరను లీటర్కు 40 రూపాయల నుండి 36 రూపాయలకు తగ్గించినట్టు ప్రకటించింది. అయితే, ఈ నిర్ణయం పాడి రైతులకు పెద్ద శక్తివంతమైన ఆర్థిక పరాభవంగా మారింది. గత సంవత్సరం నుండి ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు ఈ తగ్గింపు నిర్ణయంతో మరింత కష్టపడిపోతున్నారు. వరంగల్ జిల్లా సమాచార పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాట కుమారస్వామి ఈ నిర్ణయాన్ని ఖండిస్తూ, "పాడి రైతులకు న్యాయం చేయడం లేదు" అని తెలిపారు. పాల ధరల పెరుగుదల, పశువులకు అందించే ఆహారం, గడ్డి, క్యాల్షియం, విటమిన్స్ వంటి అంశాల వల్ల మరింత ఖర్చు పెరిగినప్పుడు, ఈ ధర తగ్గింపు రైతులకు మరింత నష్టాన్ని మిగులుస్తుంది. ప్రస్తుతం పాల ధరలు తగ్గించడం, గేదె పాల ధరలు పెంచడం వల్ల ఆవుపాలు ఉత్పత్తి చేసే రైతులు విపరీతమైన నష్టాలను ఎదుర్కొంటున్నారు. దీనిపై కాట కుమారస్వామి ప్రభుత్వాన్ని స్పందించి, ఈ నిర్ణయాన్ని సమీక్షిం చాలని, పాడి రైతుల పక్షాన తగిన న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి పాడి రైతులకు 4 రూపాయల చొప్పున బోనస్ ప్రకట ించగా, రైతులు కొంత ఆనందాన్ని వ్యక్త ం చేశారు. అయితే, తాజా ధర తగ్గింపు నిర్ణయంతో వారు విరక్తి చెందారు. పాడి రైతులు, ప్రభుత్వ చర్యలు సత్వ ంమే తీసుకోవాలని, రైతుల ఆర్థిక సంక్షోభం పరిష్కరించ డానికి న్యాయమైన మార్పులను చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం

**చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం సన్నబియ్యం పంపిణీ పథకం**

**ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలకు పెద్దపీట**

**పేద ప్రజల పక్షాన నిలిచే తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం**

**వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు చౌక ధరల దుకాణాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి**

**బల్దియా ఆధ్వర్యంలో రూ. 62 లక్షలతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీమతి కొండా సురేఖ**



**వరంగల్ తూర్పు ఏప్రిల్ 05 ప్రజాజ్యోతి**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యుఎంసీ పరిధిలోని 27వ డివిజన్ గోవిందరాజులగుట్ట, 32వ డివిజన్ లోని ఎస్ ఆర్ ఆర్ తోట, 37 డివిజన్ తూర్పు కోట కొత్త గడ్డ, 18వ డివిజన్ లేబర్ కాలనీ గాంధీనగర్ చౌక ధరల దుకాణాలలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి శ్రీమతి కొండా సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలిసి ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బల్దియా ఆధ్వర్యంలో పలు పథకాల క్రింద రూ 62 లక్షల వ్యయంతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. బల్దియా పరిధిలోని 27 వ డివిజన్ డివిజన్లో 30 లక్షల రూపాయల వ్యయంతో బల్దియా జనరల్ ఫండ్ నిధులతో నిర్మించే లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ ఓ పెన్ షెడ్ పనులకు, 26వ డివిజన్ సిఖ్ వాడాలో బల్దియా ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయల ప్రత్యేక అభివృద్ధి నిధులతో నిర్మించే సిఖ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు, 42 వ డివిజన్ రంగశాయిపేట లెనిన్ నగర్ లో 22 లక్షల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో నిర్మించే అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శ్రీమతి కొండా సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని లబ్ధిదారులు కూడా దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారిని నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారుడు సన్నబియ్యాన్నే వినియోగించుకుంటూ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి సురేఖ తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద 12 వేల కోట్ల రూపాయలు మొత్తం 15 నెలల్లో 33 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేసి రైతుల గుండెల్లో ఇందిరా గాంధీ సోనియా గాంధీ ల పేర్లు శాశ్వతంగా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు. వరంగల్ జిల్లాలో 509 రేషన్ షాపుల ద్వారా 2 లక్షల 66 వేల 429 తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ప్రతి నెల 50 వేల 145 క్వింటాళ్ల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ లు చింతాకుల అనిల్ కుమార్, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, భోగి సువర్ణ, వస్కుల బాబు, పోశాల పద్మ బాల్నే సురేష్, చింతాకుల అనిల్ కుమార్,గుండు చందన పూర్ణ చందర్,,జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, పౌరా సరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ శ్రీనివాస్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు26

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం..

**- గ్రామాభివృద్ధి చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి**



**దామెర, ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి ):** బాధిత కుటుంబానికి అండగా ఉంటామని గ్రామాభివృద్ధి చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. దామెర మండలం ఒగ్లాపూర్ లో మాజీ సర్పంచ్ రాసమల్ల జనార్ధన్ ఇటీవల అనారోగ్యంతో అకాల మృతి చెందారు.

ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.

తమ ప్రగాఢ, సానుభూతి తెలిపి, భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో మన్నెం ప్రకాశ్ రెడ్డి, కేతిపెల్లి రాజిరెడ్డి, దామెర శంకర్, కిన్నెర రమేష్(కిన్నెర ఆర్ట్స్), రాసమల్ల కిరణ్, నల్ల దయాకర్, నల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్లూరి జన్మదిన వేడుకలు..

**ఆశీర్వదించిన కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి..**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)**

ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ లీడర్ మాజీ వార్డ్ మెంబర్ చల్లూరి వేణు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై చల్లూరి వేణును ఆశీర్వదించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చల్లూరి మరిన్ని జన్మదినం వేడుకలు జరుపుకుంటూ అదే తరహాలో కాంగ్రెస్ పార్టీకి మరింత సేవలు చేయాలని కొని ఆడినారు. టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గొర్రె మహేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, గోడిశాల అర్జున్ గౌడ్, ఎర్రోళ్ల చైతన్య కుమార్, భీమ్ రాజ్, గడిపే నాగరాజ్, బుసరి వినయ్, చిలిముల వినోద్ కుమార్, ప్రమోద్, మంద సుమన్ గౌడ్, వీణవంక రమేష్ చారి, అడ్డూరి కొమురయ్య, పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీలో ఫ్లెక్సీల వార్

**- బిజెపి వర్సెస్ కాంగ్రెస్**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి):**

అర్హులైన పేదలందరికీ సన్నబియ్యం పంపిణీ చేయు కార్యక్రమంలో బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీల మధ్య వారిని నడుస్తుంది. రేషన్ షాప్ ల వద్ద ఫ్లెక్సీ లలో ఫోటోల విషయమై ఇది పార్టీల శ్రేణుల మధ్య తగాదాలు నెలకొన్నాయి. భారతీయ జనతా పార్టీ పార్టీ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కన్నా కేంద్ర ప్రభుత్వమే ఒక్క మనిషికి 5 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తుందనీ, మిగతా కేవలం ఒక కిలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అందువల్ల రేషన్ షాప్ ల వద్ద ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు పట్టు పట్టారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్ లో రేషన్ షాప్ ల వద్ద బిజెపి నాయకులు ధర్నా చేశారు. వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ రాష్ట్ర కార్యవర్గ నాయకులు , వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ సన్న బియ్యం ఉగాది నుండి పంపిణీ చేస్తాం అని గొప్పగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కనీసం విజ్ఞత లేకుండా మాట్లాడుతున్నారు. ఈ సన్న బియ్యం ఒక్కో వ్యక్తికి 6 కిలోలు ఇస్తామని గొప్పలు చెప్తున్నా కాంగ్రెస్ పార్టీ, అందులో కేంద్ర ప్రభుత్వం 5 కిలోల సన్నబియ్యం ఇస్తున్నది, అందులో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం ఒక్కో వ్యక్తికి 1 కేజీ మాత్రమే, మిగతా 5 కిలోల సన్న బియ్యం మోడీ ప్రభుత్వమే ఇస్తున్నది అని తెలవకపోవడం దురదృష్టకరం అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి చౌక ధర దుకాణంలో ప్రోటోకాల్ పాటించాలని అందులో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి ఫోటో ముద్రించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల సాధనే పి ఆర్ టీ యు ధ్యేయం

**- ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించేలా కృషి చేస్తా...**

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 05, ప్రజా జ్యోతి.**

దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు తప్పక పరిస్కరిస్తానని ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. హనుమకొండ గోపాలపూర్ లోని సి వీ ర్ కన్వెన్షన్ లో శుక్రవారం రాత్రి గోపాలపూర్, హసన్ పర్తి, భీమారం, జవహర్ కాలనీ, రేణుకా ఎల్లమ్మ కాలనీ కి చెందిన ఉపాధ్యాయుల చేత వారికి ఘన సన్మానము జరిగింది. అంతకు ముందు రేణుక ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసి అమ్మ వారి ఆశీర్వాదము తీసుకున్నారు. అనంతరం డి జే సౌండ్స్ మధ్య సభ్యులు పి ఆర్ టి యు జెండాలు చేత బూని మహిళా టీచర్ల బోనాలు ఎత్తుకుని పాదయాత్రగా అందరికి అభివాదం చేస్తూ ఉపాధ్యాయులతో శ్రీపాల్ రెడ్డి ర్యాలీగా సభా వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం మాజీ పి ఆర్ టి యు అధ్యక్షులు ఎన్ వి ఆర్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సన్మాన గ్రహీత శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ తన గెలుపు కోసం అహోరాత్రులు శ్రమించిన గోపాలపూర్, భీమారం వివిధ కాలనీలలో వుండే ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది అని అన్నారు. అందరు ప్రచారం చేసి తన గెలుపు లో కీలక పాత్ర పోషించారని ఎన్ని జన్మలు ఎత్తినా మీ అందరి రుణం తీర్చలేనిది అని అన్నారు. నన్ను ఓడించడానికి ఎన్నో శక్తులు కుట్ర చేశాయని వాటిని పటా పంచలు చేస్తూ పి ఆర్ టి యు టీచర్లు మద్దతు ఇచ్చిన వివిధ ఉపాధ్యాయ సంఘాలు తన గెలుపు కోసం శ్రమించాయని అన్నారు. ఎమ్మెల్సీ గా గెలిపించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించేలా కృషి చేస్తానని సి పి ఎస్ రద్దు కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తా అని అన్నారు. శాసన మండలిలో ఉపాధ్యాయుల గొంతుకగా ఉంటా అని ఏ రాజకీయ పార్టీలో చేరనని గంటాపదంగా తెలిపారు. పి ఆర్ టి యు సంగ బలోపేతనికి అందరూ కంకణ బద్దులు కావాలని గతంలో ఎన్నో జి వో లు తెచ్చిన ఘనత పి ఆర్ టి యు కే దక్కుతూ వుందని ప్రతీ సమస్య సంఘం ద్వారా నెరవేర్చ బడుతూ వుందని అన్నారు. ఈ కార్యక్రమములో పి ఆర్ టి యు హన్మకొండ వరంగల్ భూపాల్ పల్లి జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, రేగూరి సుభాకర్ రెడ్డి, పలీత శ్రీహరి, గఫార్, కుసునపు కిరణ్ కుమార్, ఎడ్ల ఉపేందర్ రెడ్డి, పింగిలి విజయ పాల్ రెడ్డి, కృష్ణ, మాలకొండ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్, శ్రీపాల్ రెడ్డి ,గెలుపు కోసం కృషి చేసిన గోపాల్ పూర్ ప్రాంత టీచర్లు నిర్వాహకులు నకిరెడ్డి మహేందర్, బిల్లా రఘునాథ్రెడ్డి, శీలం ప్రకాష్, బాబు, భాస్కర్ రెడ్డి, కృష్ణ ,సుధాకర్ రెడ్డి, కోమిరెడ్డి మధుకర్ రెడ్డి, శర్వాన్, విజయ్ కుమార్ ,భాస్కర్ రెడ్డి, పరిపూర్ణ చారి, రఘు గౌడ్, అనిల్ కుమార్, సుధాకర్, రాథోడ్, దయాకర్ రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, బొజ్జ సాంబయ్య, పటేల్ శ్రీనివాస్ రెడ్డి, చంద రాజేందర్, దుస్స సదాకర్, వెంకటేశ్వర్లు,పి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు వివిధ కాలనీల్లో నివాసం ఉండే ఉపాధ్యాయ దంపతులు శ్రీపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.

## ఇల్లందకుంట డైరెక్టర్ గా రిక్కల నారాయణరెడ్డి నియామకం



**కమలాపూర్ ఏప్రిల్ 5 ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):**

కష్టపడిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పార్టీ అండగా ఉంటుందని అందుకు నిదర్శనం కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించిన కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రిక్కల నారాయణరెడ్డి నియామకమని కాంగ్రెస్ సీనియర్ నేత గుండెపు చరణ్ పటేల్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన శ్రీ సీతారామచంద్రస్వామి కమిటీ డైరెక్టర్ గా నారాయణరెడ్డిని నియమించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు వర్షం వ్యక్తం చేశారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ తన నియామకంపై సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాలకు న్యాయం చేస్తుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ

**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రప్రభుత్వం కాంగ్రెస్ శ్రేణులు హర్షం**

**కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకుంటాం**

**వొడితల ప్రణవ్ బాబు వెల్లడి**

నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్, గుండెపు చరణ్ పటేల్, యూత్ ప్రెసిడెంట్ దూడ శ్రీకాంత్, కొండపాక మనీష్, వాసాల శ్రీనివాస్, శ్రీనివాసరావు, కెత్తె రవి, రాజిరెడ్డి, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, మౌటం కుమారస్వామి, మాట్ల రవీందర్, పాకరాజు, పరశురాం, బిక్షపతి, సారంగం, పులి తిరుపతి, రాజేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు



**శాయంపేట ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి:**

మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను బహుజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మారపేల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత సింహం అని కొనియాడారు. బీహార్లో ఒక సామాన్య రైతు కుటుంబంలో 198లో ఏప్రిల్ 5న జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన తండ్రి శోభిరామ్ తల్లి వసంతీదేవి. ఆయన జన్మదినాన్ని భారతదేశమంతట సమతా దివసుగా జరుపుకుంటారు అన్నారు. పాఠశాల విద్య కొనసాగిస్తున్నప్పుడు ఆయన మొదటిసారిగా వివక్షను ఎదుర్కొన్న వీరుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఇది సమాజంలో ఒక వర్గంపై జరుపుతున్న సామాజిక బహిష్కరణ కు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయనకి ప్రేరేపన వచ్చింది. అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి షెడ్యూల్ కులాలను ఆయన సంఘటితం చేశారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనేవారు సామాజిక చైతన్యం సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్అఖిల భారతీయ రవిదాస్ మహాసభకు పునాది వేశారు. అలాగే 1935లో అక్టోబర్19న దళితులకు ఓటు హక్కు కోసం హమండ్ కమిషన్ ముందు వాదన వినిపించారు . 1946లో జవహర్లాల్ నెహ్రూ ఏర్పాటుచేసిన తాత్కాలిక ప్రభుత్వ క్యాబినెట్ లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు. 1936 నుంచి 1986 వరకు 5 దశాబ్దాలు పైగా చట్ట సభసభ్యుడుగా కొనసాగారు దేశంలో ఎక్కువ కాలం పని చేసిన కేబినెట్ మంత్రిగా ఆయన రికార్డు సృష్టించారు దళిత హక్కుల కోసం కాదు మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన దుర్గా పాల్గొనేవారు కూడా అజాత శత్రువుగా భారత రాజకీయ సామాజిక రంగాల్లో వెలుగొందిన మహోన్నతమైన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అరికెల దేవయ్య ముక్కెర ముఖేష్ తుడుం వెంకటేష్ మండల అధ్యక్షులు ఐలయ్య పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావు కు ఘన నివాళి

**హసన్ పర్తి, ఏప్రిల్-05(ప్రజాజ్యోతి):**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశానుసారం హసన్ పర్తి మండలం సుబ్బయ్య పల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్ట సురేందర్, జిల్లా కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ వస్కుల చిరంజీవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ఉపాధ్యక్షులు పుట్ట కృష్ణస్వామి,65వ డివిజన్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మరియు కార్యకర్తలు పుట్ట. సంజీవయ్య,పుట్ట విల్సెంట్, పుట్ట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.



# బిజెపి పార్టీ వల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలోకి

**రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది..**
**రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మండల కోఆర్డినేటర్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి**
**జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి స్వాగతం పలికిన బావుపేట ,ఇంద్రనగర్ ,చింతలపల్లి గ్రామస్తులు..**



**ఎల్కతుర్తి ఏప్రిల్ , 5(ప్రజాజ్యోతి):** భావితరాలకు స్వాతంత్ర ఫలాలు అందాలంటే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మండల కోఆర్డినేటర్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి శనివారం రోజున ఎల్కతుర్తి మండలంలోని బావు పేట ఇంద్రానగర్ చింతలపల్లి గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించగా గడప గడపకు తిరుగుతూ భారత రాజ్యాంగం యొక్క విలువను అందులో పొందపరచిన అంశాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా అనిమిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోంది అని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి చరిత్రలో నిలిచింది కాంగ్రెస్ పార్టీని 30 సంవత్సరాల సుదీర్ఘ ఎస్సీ వర్గీకరణ బిల్లు, బిసిలకు 42 శాతము విద్య ,ఉద్యోగము, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించి శాసనసభలో చట్టబద్ధత కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు గ్రామాలలో ఎటువంటి సమస్యలున్న మండల నాయకుల వద్దకు తీసుకు వస్తే సమస్యలు పరిష్కరిస్తామని నిరుద్యోగులకు శుభవార్తగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టింది అని సకాలంలో నమోదు చేసుకొని తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎర్రోళ్ల వంశీ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షునిగా బొంకూరి క్రాంతికుమార్ ను నియమించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాజీ అధ్యక్షులు సంతాజి హనుమకొండ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గొర్రె మహేందర్, పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి), మాజీ అధ్యక్షులు హింగే శ్రీకాంత్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎర్రోళ్ల వంశీ చైతన్య, శ్రావణ్ ,శ్రీనివాస్, సురేష్, అడ్డూరి కొమురయ్య, ఎనకమురి చందర్రావు, మంద సుమన్ గౌడ్, భీమ్ రాజ్, గడిపే నాగ రాజ్,గూటం జోగిరెడ్డి, రావుల తిరుపతి, అంబాల స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్, సితార రమేష్ ,డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు, గోడిశాల అర్జున్ గౌడ్, వినయ్ గౌడ్, అంచనగిరి వెంకటేష్, పెండ్యాల బాబు, అల్లకొండ బాలస్వామి, గొల్లమందల చరణ్, బొంకూరి మరియా, కుడితాడి రమేష్, బుసరి వినయ్, శంకర్, దాట్ల రాముడు, కడారి సుధీర్, రాజేందర్, ఠాగూర్ రాంసింగ్, మద్దెరాములు, బత్తిని రవీందర్ గౌడ్, అంబాల రమేష్, బొంకూరి రమేష్, (ఢిల్లీ) కడారి సుధాకర్, పాల్గొన్నారు.